విజేతల వివరాలను తెలుపుతున్న 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' సీజీఎం సీహెచ్ శ్రీనివాస్, బిగ్ సీ ఏజీఎం యూసఫుద్దీన్, 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' జనరల్ మేనేజర్ ఎన్.సురేందర్ రావు

# దసరా పండుగకు డబుల్ బొనాంజా

**నమస్తే తెలంగాణ.. తెలంగాణ టుడే లక్కీ డ్రా ● విజేతలకు ప్రత్యేక బహుమతులు**

కొండాపూర్, అక్టోబర్ 3: దసరా సంబురాలను రెట్టింపు చేస్తూ నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్కీ డ్రాతో డబుల్ బొనాంజాను అందిస్తుంది. దశాబ్ద కాలంగా కొనసాగిస్తున్న లక్కీ డ్రాను మాదాపూర్‌లోని బిగ్ సీలో విజేతల వివరాలను గురువారం ఎంపిక చేశారు. కేఎల్ఎం ఫ్యాషన్ మాల్, బిగ్ సీ, ఆల్మండ్ హౌస్ భాగస్వామ్యంతో, ప్రచార కర్తగా టీ న్యూస్, డిజిటల్ ప్రచార కర్తగా సుమన్ టీవీలుగా కొనసాగుతున్న బొనాంజా రెండో డ్రా బిగ్ సీలో సంస్థ ఏజీఎం ఎండీ యూసఫుద్దీన్ చేతుల మీదుగా సాగింది. కాగా, డ్రాలో మొదటి బహుమతి (32 ఇంచుల కలర్ టీవీ) కేఎల్ఎం ఫ్యాషన్ మాల్‌లో షాపింగ్ చేసిన బీ రాజు, కూపన్ నం. 041563, రెండో బహుమతి బిగ్ సీలో కొనుగోలు చేసిన (స్మార్ట్ ఫోన్) మహేందర్, కూపన్ నం. 032512, మూడో బహుమతి మానేపల్లి జ్యువెల్లర్‌లో ఆభరణాలు కొనుగోలు చేసిన ఆర్ శిరీష, కూపన్ నం. 013609లు ఎంపికయ్యారు. ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనున్న దసరా షాపింగ్ బొనాంజాను గ్రేటర్ ప్రజలు సద్వినియోగం చేసుకుని డబుల్ బొనాంజాను అందుకోవాలని, నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేలలో వస్తున్న దసరా షాపింగ్ బొనాంజా ప్రకటనలను చూసి ఎంపిక చేసిన ఔట్‌లెట్‌లలో షాపింగ్ చేసి గిఫ్ట్‌లను గెలుచుకోవాలని నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) సీహెచ్ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' జనరల్ మేనేజర్ ఎన్.సురేందర్ రావు, ఏడీ వీటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు రాజి రెడ్డి, రాములు పాల్గొన్నారు.

### వినియోగదారులకు డబుల్ బొనాంజా

దసరా పండుగ సందర్భంగా వినియోగదారులకు బిగ్ సీ ప్రత్యేక ఆఫర్లను అందిస్తుంది. నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేల ఆధ్వర్యంలో చేపట్టిన లక్కీ డ్రాతో డబుల్ బొనాంజా అందుతుంది. బిగ్ సీ స్మార్ట్ ఫోన్లు, వాచెస్, ఇతర గ్యాడ్జెట్స్‌పై ప్రత్యేక ఆఫర్లను అందిస్తుంది. లక్కీ డ్రాలో కూపన్లు గెలుచుకున్న వారికి ఆఫర్లతో పాటు నమస్తే, తెలంగాణ టుడేలు అందించే ప్రత్యేక బహుమతులను సైతం అందుకోవచ్చు. దసరా పండగకు బిగ్ సీలో షాపింగ్ చేసి డబుల్ బొనాంజాను సొంతం చేసుకోవాలని కోరుతున్నాము.

– యూసఫుద్దీన్, బిగ్ సీ ఏజీఎం;

### పాఠకులు, వినియోగదారులకు దసరా కానుక

దసరా పండుగకు పాఠకులు, వినియోగదారులు రెట్టింపు సంతోషాని చ్చేలా స్పాన్సర్ల సహకారంతో డబుల్ బొనాంజాను అందిస్తున్నాము. తెలంగాణ వాసులకు దసరా పెద్ద పండుగ, ఈ పండుగకు నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేలు లక్కీ డ్రాతో ప్రత్యేక గిఫ్ట్‌లను అందిస్తుంది. షాపింగ్ మాల్స్ అందించే ఆఫర్లతో పాటు లక్కీ డ్రాతో మరో బహుమతిని అందిజేస్తుంది. దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న లక్కీ డ్రాతో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే అంటేనే దసరా కానుకలు అనే స్థాయికి ప్రజల మనస్సులోకి చేరిపోయింది.

– సీహెచ్ శ్రీనివాస్, నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే సీజీఎం (ఆపరేషన్స్)

# లబ్ధిదారులను గుర్తించేదెప్పుడు?

- ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేది ఎప్పుడు?
- మేడ్చల్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు లక్షా 42 వేల దరఖాస్తులు
- ఆందోళనలో దరఖాస్తుదారులు..!

మేడ్చల్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): 'ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్ధిదారులను గుర్తించేది ఎప్పుడు?' అంటూ దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాల నుంచి ఇందిరమ్మ ఇండ్ల కోసం గత డిసెంబర్, 2023 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్షా 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున ఐదు నియోజకవర్గాలకు 17,500 ఇండ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటి వరకు దరఖాస్తుల పరిశీలన ప్రారంభం కాలేదు. దీంతో దరఖాస్తుదారులలో ఆందోళన ప్రారంభమైంది. ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా ఇండ్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే. మొదటి విడతలో ఇంటి స్థలం ఉన్నవారికి మాత్రమే పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం చూస్తున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులను గుర్తించి రూ.5 లక్షలను ఇంటి నిర్మాణానికి నాలుగు విడతలుగా అందించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది.

### ఎదురు చూపులు..

ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి ఎనిమిది నెలలు పూర్తయినా ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై కదలిక లేకపోవడంతో అసలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మార్చి నెలలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం దరఖాస్తులను పరిశీలించడం లేదని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తులు పురపాలక సంఘాలు, గ్రామాల నుంచి లక్షా 42 దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో ఎంపిక ఎలా ఉంటుదున్న ఆందోళన దరఖాస్తుదారులలో మొదలైంది. నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేస్తే అర్హులందరికి కూడ మొదటి విడతలో మంజూరు చేసే అవకాశం కనిపిండచం లేదు. ఇండ్ల ఎంపికలో ఎవరికి ప్రాధాన్యత ఇస్తారో? స్పష్టత రావడం లేదు. ఇప్పటికే దరఖాస్తుదారులు స్థానిక నాయకుల చుట్టూ తిరిగుతూ తమకు ఇండ్లు మంజూరు చేసే విధంగా చూడాలని కోరుతున్నారు. అయితే, లబ్ధిదారుల ఎంపిక విషయమై ఇప్పటి వరకు ఎలాంటి మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేయలేదు. మార్గదర్శకాలను ఎప్పుడు ప్రకటించి, దరఖాస్తుల పరిశీలన ఎప్పుడు ప్రారంభిస్తారో! అన్న విషయమై ఆశగా దరఖాస్తుదారులు ఎదురు చూస్తున్నారు.

## కుటుంబ సర్వేను వేగంగా పూర్తి చేయాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక**

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 3: కుటుంబ డిజిటల్ సర్వేను వేగంగా పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు ఆదేశించారు. శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్ర తండాలో జరుగుతున్న ఇంటింటి డిజిటల్ సర్వేను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ డిజిటల్ సర్వేను వేగంగా పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలన్నారు. శంషాబాద్ మండల అధికారులు నిర్వహిస్తున్న సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కుటుంబ సర్వేను ప్రత్యేకంగా తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడానికి ఈ కార్డులు ఉపయోగపడుతాయని వివరించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్తు, ఎంపీడీవో మున్ని, ఎంపీవో ఉషతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పెద్ద తూప్ర తండాలో జరుగుతున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ శశాంకను బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఎంపీపీ జయమ్మ కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్ద తూప్ర తండాలోని రైతులకు కొంతమందికి పట్టాదారు పాస్ బుక్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన కలెక్టర్ శశాంక పట్టాదారు పాస్ బుక్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఫీవరాస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా రాజేంద్రప్రసాద్

అంబర్‌పేట, అక్టోబర్ 3: నల్లకుంటలోని ఫీవర్ దవాఖాన ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. రోగులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా చెప్పారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం..

**పక్కాగా కుటుంబ వివరాలు**

సిటీబ్యూరో, అక్టోబరు 3 (నమస్తే తెలంగాణ): ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబ వివరాలు పక్కాగా సేకరించాలని అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీశ్ అధికారులను ఆదేశించారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్‌లో అధికారులతో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కోసం సేకరించాల్సిన వివరాలు, ఫార్మాట్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. డిజిటల్ కార్డు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో రెండు కాలనీలను ఎంపిక చేశామని, ఒక్కో బృందం రోజూ కనీసం 40 ఇండ్లను సర్వే చేయాలని సూచించారు. ఈ నెల 8వ తేదీ వరకు ప్రక్రియ పూర్తి చేయాలని, 9న స్క్రూట్నీ ఉంటుందని, 10న ప్రభుత్వానికి నివేదిక పంపాలని స్నేహ శబరీష్ స్పష్టం చేశారు.

## సొంతింటి కలను నెరవేర్చుకునే అద్భుత అవకాశం

**ఏ2ఏ హోమ్‌ల్యాండ్ ఫెస్టివ్ ఆఫర్**

సిటీబ్యూరో, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): సొంతింటి కలను నెరవేర్చుకునే అద్భుత అవకాశాన్ని ఏ2ఏ హోం ల్యాండ్ ఈ పండుగ సీజన్‌లో కల్పిస్తోంది. టీఎస్ రెరా పర్మిషన్‌తో బాలానగర్ కూకట్‌పల్లి వై జంక్షన్‌కు అత్యంత సమీపంలో అత్యాధునిక వసతులు, ఆహ్లాదకర పచ్చటి వాతావరణంతో కూడిన 3బీహెచ్‌కె ప్రీమియమ్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. సప్త చక్ర కాన్సెప్ట్‌తో ఉన్న ల్యాండ్ స్కేపింగ్, పెద్ద పెద్ద బాల్కనీలతో కూడిన లార్జ్ హోమ్స్ ఉన్నాయి. రఘురామ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్ చేస్తున్నట్లు, సొంత ఇల్లు కావాలనుకునేవారు ఫెస్టివ్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## శక్తి వంచన లేకుండా పనిచేస్తే అద్భుత ఫలితాలు

**ఇంకుడు గుంతల నిర్మాణం, సీవరేజీ ఓవర్ ఫ్లో ప్రీ సిటీకి స్పెషల్ డ్రైవ్**

**రెండో రోజు పలు ప్రాంతాల్లో పర్యటించిన జల మండలి ఎండీ**

సిటీబ్యూరో, అక్టోబరు 3(నమస్తే తెలంగాణ): సీవరేజి ఓవర్ ఫ్లోపై జల మండలి చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌పై అధికారులు శక్తి వంచన లేకుండా పనిచేయాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ ఫేజ్ 15, కైత్లాపూర్ తదితర ప్రాంతాలలో అధికారులతో కలిసి అశోక్ రెడ్డి గురువారం పర్యటించారు. మొదటగా హౌజింగ్ బోర్డు ప్రాంతానికి ఎండీ వెళ్లి అక్కడి సీవరేజ్ డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. జీహెచ్ఎంసీ సీవరేజ్ నిర్వహణను జల మండలికి అప్పగించిన సమయంలో మ్యాన్‌హోళ్లు రోడ్డుకు సమాంతరంగా నిర్మించే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించకుండా కేవలం సిమెంట్ ఇటుకలతో వాటి ఎత్తును పెంచి ప్లాస్టరింగ్ పనులు పూర్తి చేయలేదని గుర్తించారు. 20 రోజులకోసారి వస్తున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారుల్ని ఈ సందర్భంగా ఎండీ ఆదేశించారు. ధ్వంసమైన మ్యాన్‌హోళ్లను గుర్తించి, వాటి స్థానంలో వెంటనే కొత్త వాటిని నిర్మించాలలని సూచించారు. హౌజింగ్ బోర్డు కాలనీలో బ్లాకులను గుర్తించి, ఆరు ప్లాట్లకు ఒక కమ్యూనిటీ సిల్ట్ ఛాంబర్‌ను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ సిల్ట్ కార్డింగ్ వాహనాల కార్మికులతో ఎండీ మాట్లాడారు. పనిచేస్తున్న సమయంలో రక్షణ పరికరాలు ఉపయోగించాలన్నారు. అనంతరం, కైత్లాపూర్‌కు ఎండీ వెళ్లి రహదారులపై పొంగిపొర్లుతున్న మురుగునీటి సమస్యపై స్థానిక కార్పొరేటర్ విన్నవించగా.., ఔట్‌లెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత స్థానిక డబుల్ బెడ్‌రూం కమ్యూనిటీ ప్రాంగణంలో పర్యటించారు. అక్కడ అపరిశుభ్రంగా ఉన్న సంపును పరిశీలించి సంపు వినియోగానికి వీలుగా సిద్ధం చేయాలని జీహెచ్ఎంసీ, హౌజింగ్ అధికారులకు సూచించారు. తాము నీటి సరఫరా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ప్రతి డివిజన్‌లో దీర్ఘకాలికంగా, తరచు వచ్చే సీవరేజి ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కరించడానికి అంచనాలు రూపొందించాలని సూచించారు. ఈ 90 రోజులు శక్తి వంచన లేకుండా పనిచేస్తే అద్భుత ఫలితాలు రాబట్టవచ్చని ఎండీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## జియో ట్యాగింగ్ చేసుకోవాలి

సిటీబ్యూరో, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించిన భక్తులు, మండపాల నిర్వాహకులు https://policeportal.tspolice.gov.in/index.htm ఈ లింక్ ద్వారా వివరాలను నమోదు చేసుకొని, మండపాలను జియో ట్యాగింగ్ చేసుకోవాలని సైబరాబాద్ పోలీసులు సూచిస్తున్నారు.

## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రచనా పోటీలు..

సిటీబ్యూరో, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): డిజిటల్ యుగంలో రచనా నైపుణ్యాలు, ఉత్తరాలపై అవగాహన పెంచేలా పోస్టల్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జాతీయ స్థాయిలో డాయ్ ఆఖర్ లెటర్ రైటింగ్ పోటీలను నిర్వహిస్తుండగా, ఈ పోటీల్లో 18 ఏళ్ల లోపు పిల్లలు, 18 ఏళ్లు పైబడిన యువత పాల్గొనేలా అవకాశం కల్పించారు. ఈ పోటీల్లో గెలిచిన వారికి మొదటి, రెండో, మూడో బహుమతులుగా రూ.5వేల నుంచి రూ. 50 వేల నగదు బహుమతులను అందజేయనున్నారు. వెయ్యి పదాలతో రాసిన వ్యాసాన్ని డిసెంబర్ 14లోపుగా పోస్టల్ శాఖకు చేరవేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు స్థానిక పోస్టాఫీసులను సంప్రదించాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఐఐసీటీలో ఫౌండేషన్ డే సమావేశం

సిటీబ్యూరో, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో 83వ సీఎస్ఐఆర్ వ్యవస్థాపక దిన వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎస్ఐఆర్ – నేషనల్ ఫిజికల్ లేబోరేటరీ డైరెక్టర్ డా.వేణు గోపాల్ ఆచంట పాల్గొన్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో డా. ఆచంట మాట్లాడుతూ, మెట్రాలజీ, మెటీరియల్ సైన్స్ అనేది అన్ని పరిశోధన కేంద్రాలతో ముడిపడి ఉంటుందన్నారు. అంటార్కిటికా ఖండంలో పోలార్ రీసెర్చ్ అధ్యయనాలకు మూలమైందన్నారు. సిమెంట్, పెట్రోలియం, వాటర్ టెస్టింగ్, పరిశుద్ధ, అరుదైన రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ పరిశోధనల్లోనూ తమ వంతు పాత్రను పోషిస్తున్నట్లుగా తెలిపారు. స్వాగతోపన్యాసంలో ప్రసంగించిన ఐఐసీటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భావి తరాలకు శాస్త్ర, విజ్ఞాన పరిశోధన ఫలాలను అందించడమే లక్ష్యంగా సీఎస్ఐఆర్ లేబోరేటరీలు కృషి చేస్తున్నట్లుగా తెలిపారు.

## వర్సిటీ స్థలాన్ని జేఎన్ఎఫ్‌ఏయూకి ఇవ్వొద్దు

**అంబేద్కర్ వర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం డిమాండ్**

హైదరాబాద్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): అంబేద్కర్ యూనివర్సిటీ స్థలాన్ని జవహర్‌లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీకి ఇవ్వొద్దని ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు గురువారం ఆందోళనకు దిగారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వేలాది మంది పేద పిల్లలకు విద్యనందిస్తున్న అంబేద్కర్ వర్సిటీలో సౌకర్యాల కల్పనకు సరిపడా స్థలం లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పదెకరాలను జేఎన్ఎఫ్ఏయూకి కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. సర్కారు దిగి రాకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా, పూర్వ విద్యార్థులకు యూనివర్సిటీ జేఏసీ, ఉద్యోగ సంఘం సంఘీభావం తెలిపాయి. కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ కన్వీనర్ వడ్డాణం శ్రీనివాస్, చైర్‌పర్సన్ పల్లవీ కాబ్డే, ఎల్వీకే రెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి ఉదయిని, సభ్యులు వేణుగోపాల్, రుషేంద్రమణి, యాదగిరి, మంజుల పాల్గొన్నారు.

## చర్మ వ్యాధుల చికిత్సకు శిక్షణ.. ఆనందదాయకం

**ఓఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్రకుమార్**

**ఉస్మానియాలో పెడియాట్రిక్ డెర్మటాలజీ శిక్షణా కేంద్రం**

డెర్మటాలజీ శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ సహాయ్‌లు

సుల్తాన్ బజార్, అక్టోబర్ 3: దేశంలోనే మొట్టమొదటి సారి చిన్న పిల్లల్లో వచ్చే చర్మ వ్యాధుల చికిత్స శిక్షణా శిబిరాన్ని ఉస్మానియా దవాఖానాలో ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా దవాఖానాలోని డెర్మటాలజీ విభాగంలో ఆయన, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ సహాయ్, ప్రొఫెసర్ హెచ్‌వోడి డీవీఎల్ డాక్టర్ భూమేష్ కుమార్‌లతో కలిసి పెడియాట్రిక్ డెర్మటాలజీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ, చిన్న పిల్లల్లో వచ్చే చర్మవ్యాధుల చికిత్సకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులకు శిక్షణ ఇచ్చేందుకే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలోనే తొలిసారి నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరం వల్ల వ్యాధులను త్వరగా గుర్తించి చికిత్సలను అందిచేందుకు దోహదం చేస్తుందన్నారు. డెర్మటాలజీ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేసిన ప్రొఫెసర్ ఆఫ్ హెచ్‌వోడీ డీవీఎల్ డాక్టర్ భూమేశ్ కుమార్ కటకంను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సీఎస్‌ల ఆర్ ఎంవో–1 డాక్టర్ జయకృష్ణ, ఆర్ఎంవోలు డాక్టర్ ఎండీ రఫీ, డాక్టర్ కవిత, వైద్యులు డాక్టర్ రాజీవ్ సింగ్, డాక్టర్ అరుణ, డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సెకెండ్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ అక్విసిషన్‌పై అంతర్జాతీయ వెబినార్

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 3: ఓయూ లింగ్విస్టిక్స్ విభాగంలో 'సెకెండ్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ అక్విసిషన్'పై అంతర్జాతీయ వెబినార్‌ను నిర్వహించారు. ఇందుకు ముఖ్య అతిథులుగా మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజీవ్ రంజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విదేశీ భాష నేర్చుకునేందుకు మన సామాజిక, సాంస్కృతిక విధానాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భాషా బోధన కార్యక్రమాల రూపకల్పనలో భాషా శాస్త్రవేత్తలు ముఖ్య భూమిక వహించాలని సూచించారు. సాంస్కృతిక వైరుధ్యాలను అవగాహన చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వెబినార్ కన్వీనర్, లింగ్విస్టిక్స్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ కె.సుశీల్ కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయీదా తలత్ సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్స్ డక్టార్ రామ్ షెఫర్డ్ బీణావేణి, డాక్టర్ బాలు నాయక్, విభాగం హెడ్ డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి మంది వైద్యులతో హెచ్ఎన్ఏ కౌన్సిల్

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఖైరతాబాద్, అక్టోబర్ 3: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా వెయ్యి మంది వైద్యులతో హెల్త్ అండ్ న్యూట్రిషియన్ అంబాసిడర్ (హెచ్ఎన్ఏ) కౌన్సిల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మిల్లెట్స్ నేషనల్ మీడియా పోర్టల్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో హెచ్ఎన్ఏ కౌన్సిల్ కో ఆర్డినేటర్ డాక్టర్ మోనికా ప్రవంతితో కలిసి మాట్లాడుతూ, ఈ కౌన్సిల్‌లో అల్లోపతి, నేచురోపతి, ఆయుర్వేద వైద్యులను చేర్చుకుంటామన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, సప్లిమెంట్స్, విటమిన్స్, మిల్లెట్స్ ప్రాధాన్యత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. వచ్చే మూడు నెలల్లో తెలుగు రాష్ట్రాల్లోని 1280 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామన్నారు.

## సివిల్ జడ్జి నియామకాల్లో బీసీలకు అన్యాయం

**టీజేఏఏ అధ్యక్షుడు వంశీకృష్ణ**

బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు వినతి పత్రం ఇస్తున్న వంశీకృష్ణ

హిమాయత్‌నగర్, అక్టోబర్ 3: జూనియర్ సివిల్ జడ్జి నియామకాల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని, తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ గురువారం తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు బాలలక్ష్మి, తిరుమలగిరి సురేందర్‌ను కలిసి వినతి ప్రతాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ, జూనియర్ సివిల్ జడ్జి మెయిన్స్ పరీక్షకు సంబంధించి నోటిఫికేషన్‌లో బీసీలకు రాత పరీక్ష, వైవా–వాయిస్‌లో కటాఫ్ మార్కుల సడలింపు లేకపోవడంతో బీసీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీ అభ్యర్థుల మార్కులలో సడలింపు చేసి తగిన న్యాయం చేయాలని కోరారు. స్టైఫండ్ ఇవ్వాలన్నారు. బీసీ యువ న్యాయవాదులకు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సానుకూలంగా స్పందించి బీసీలకు తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని వంశీకృష్ణ తెలిపారు.

## తాగు, మురుగునీటి సమస్యలను వెంటనే పరిశీలించండి

**పలు ప్రాంతాల పర్యటనలో జల మండలి ఈడీ మయాంక్ మిట్టల్**

సిటీబ్యూరో, అక్టోబరు 3(నమస్తే తెలంగాణ): జల మండలి ఈడీ మయాంక్ మిట్టల్ నగరంలో గురువారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా, నీటి నాణ్యత, సప్లయి లెవల్స్, మురుగునీటి నిర్వహణ తదితర పనుల్ని ఈడీ పరిశీలించారు. డివిజన్–7లోని శ్రీనివాస్ నగర్, నల్లగుట్ట ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఫిర్యాదులను సాధ